RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ


తెలుగు దినపత్రిక...

VASTHAVA TELANGANA NEWS PAPER




ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ సంపుటి : 11 సంచిక : 353 పేజీలు : 5 వెల: రూ : 2 మంగళవారం , 14- మే 2024

## ఏపీలో మధ్యాహ్నం వరకు 55.49 శాతం పోలింగ్.




అమరావతి : సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఏపీ లో పోలింగ్ మధ్యాహం వరకు మరో 15 శాతం పెరిగింది . మధ్యాహ్నం 1 గంట వరకు ఉన్న 40.26 శాతం ఉన్న పోలింగ్ ప్రస్తుతం 55.49 శాతానికి పెరిగింది. ఏపీలో 25 లోక్‌సభ , 175 అసెంబ్లీ ) స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. మూడు నియోజకవర్గాలో సాయంత్రం 4 గంటలకు, మరో మూడు నియోజకవర్గాల్లో సాయంత్రం 5 గంటలకు పోలింగ్ ముగియనున్నది. మిగతా 169 నియోజకవర్గాలో సాయంత్రం 6 గంటల వరకు యథావిధిగా ఎన్నికలు జరుగనున్నాయి. అనేక చోట్ల మహిళలు, వృద్ధులు భారీ సంఖ్యలో ఓటు హక్కును వినియోగించు కునేందుకు పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. విజయవాడ సెంట్రల్‌లో 37.12 శాతం, విజయవాడ ఈస్ట్ 42.3, విజయవాడ వెస్ట్ 37 శాతం, జగ్గయ్యపేట 44.7 శాతం పోలింగ్ జరిగింది. భీమిలిలోనూ 50 శాతం కంటే తక్కువ పోలింగ్ జరిగింది. శ్రీకాకుళం జిల్లాలో 54.87, విజయనగరంలో 54.31, మన్యం జిల్లాలో 51.75, విశాఖ జిల్లాలో 46.01, అల్లూరి జిల్లాలో 48.87 శాతం పోలింగ్ నమోదు అయ్యింది అద్దంకిలో 46.45, బాపట్లలో 43.52, చీరాలలో 38.08, పర్చూరులో 48.81 శాతం పోలింగ్ నమోదయ్యింది. విశాఖలోని ఐదు నియోజకవర్గాల్లోనూ తక్కువ పోలింగ్ జరిగింది . పాడేరులో భారీ వర్షం కురియడంతో ఓటర్లు ఇబ్బందులు పడ్డారు.

## ముంబయిలో ఈదురుగాలులతో భారీ వాన..

## బిల్‌బోర్డ్ కూలి ముగ్గురు మృతి



ఆర్థిక రాజధాని ముంబయి నగరంలో ఈదురుగాలులతో భారీ వర్షం కురిసింది. మధ్యాహ్నం 3 గంటల సమయంలో ఒక్కసారిగా ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వర్షం మొదలైంది. వర్షంతో నగరంలో ట్రాఫిక్ జామ్ అయ్యింది. ఘాట్‌కోపర్, బాంద్రాకుర్లా, ధారావి ప్రాంతాల్లో భారీ వర్సం కురిసింది. దేశంలో అత్యంత రద్దీగా ఉండే విమానాశ్రయాల్లో ముంబయి కాగా.. ఈదురుగాలులు, భారీ వర్షంతో విమానరాకపోకలు తాత్కాలికంగా నిలిపివేశారు. మళ్లీ సాయంత్రం 5 గంటల తర్వాత రాకపోకలను పునరుద్ధరించారు.

## సంగాయిపేటలో వంద శాతం పోలింగ్..!



తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఈ సందర్భంగా మెదక్ జిల్లా సంగాయిపేట తండా ప్రజలు దేశ ప్రజలందరికీ ఆదర్శంగా నిలిచారు. కొల్చారం మండలం సంగాయిపేట తండాలో వందశాతం పోలింగ్ రికార్డైంది. ఈ తండాలో 210 ఓట్లు, అందులో 95 మంది పురుషులు, 115 మంది మహిళలు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. వంద శాతం పోలింగ్ నమోదు కావడం పట్ల జిల్లా కలెక్టర్.. సంబంధిత సంగాయి తండా ప్రజలను అభినందించారు.


## రాష్ట్రంలో ముగిసిన లోక్‌సభ ఎన్నికల పోలింగ్



వాస్తవ తెలంగాణ, హైదరాబాద్ : రాష్ట్రంలోని 17 లోక్‌సభ నియోజకవర్గాల్లో పోలింగ్ ప్రక్రియ ముగిసింది. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 6 గంటల వరకు ప్రశాంతంగా కొనసాగింది. పలు పోలింగ్ కేంద్రాల్లో 6 గంటలలోపు నిల్చున్న ఓటర్లకు ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఎన్నికల అధికారులు అవకాశం కల్పిస్తున్నారు. 17 లోక్‌సభ నియోజకవర్గాల్లో సాయంత్రం 5 గంటల వరకు 61.16 శాతం పోలింగ్ నమోదైంది. 65 శాతం దాకా పోలింగ్ నమోదయ్యే అవకాశం ఉంది. ఇక సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గం ఉప ఎన్నికకు కూడా పోలింగ్ ప్రక్రియ ముగిసింది. తెలంగాణలో మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలైన 13 అసెంబ్లీ నియోజకవర్గాల్లో సాయంత్రం 4 గంటలకు పోలింగ్ ముగిసింది. సాయంత్రం 4 గంటలకు క్యూలైన్లలో నిల్చున్న వారందరికీ ఓటేసేందుకు అధికారులు అవకాశం కల్పిస్తున్నారు. మిగిలిన 106 అసెంబ్లీ సెగ్మెంట్లలో సాయంత్రం 6 గంటలకు పోలింగ్ కొనసాగనుంది. మహబూబాబాద్, పెద్దపల్లి, ఆదిలాబాద్, ఖమ్మం, వరంగల్ లోక్‌సభ నియోజకవర్గాల పరిధిలోని సమస్యాత్మకమైన 13 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమై.. సాయంత్రం 4 గంటల వరకు కొనసాగింది. సిర్పూర్, ఆసిఫాబాద్, చెన్నూరు, బెల్లంపల్లి, మంచిర్యాల, మంథని, భూపాలపల్లి, ములుగు, పినపాక, ఇల్లెందు, భద్రాచలం, కొత్తగూడెం, అశ్వారావుపేట నియోజకవర్గాల్లో పోలింగ్ ప్రక్రియ ముగిసింది.

## విద్యార్థులకు గుడ్‌న్యూస్..

### సీబీఎస్సీ 12వ తరగతి ఫలితాలు వచ్చేశాయ్! రిజల్ట్స్ డైరెక్ట్ లింక్ ఇదే




13: దేశ వ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు ఉత్కంఠగా ఎదురు చూస్తోన్న సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్సీ) 12వ తరగతి పరీక్షల ఫలితాలు ఈ రోజు విడుదలయ్యాయి. విద్యార్థులు తమ రోల్ నంబర్, పుట్టిన తేదీ, స్కూల్ నంబర్, అడ్మిట్ కార్డు నంబర్‌లను ఎంటర్ చేసి అధికారిక వెబ్‌సైట్‌లో cbse.nic.in, cbse.gov.in, cbseresults.nic.in, results.cbse.nic.in ఫలితాలను చెక్ చేసుకోవచ్చు. అలాగే డీజీ లాకర్ %ఎఱస్త్రఱశ్రీశీఒఎవతీ.స్త్రశీజ.ఱఅ% మొబైల్ యాప్‌ల ద్వారా కూడా ఫలితాలు చెక్ చేసుకోవచ్చు. కాగా ఈ ఏడాది 10వ, 12వ తరగతుల పరీక్షలకు దేశ వ్యాప్తంగా దాదాపు 39 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. 12వ తరగతి పరీక్షలు ఫిబ్రవరి 15 నుంచి ఏప్రిల్ 2వ తేదీ వరకు జరిగాయి. తాజా ఫలితాల్లో 12వ తరగతిలో ఈ ఏడాదికి మొత్తం 87.98 శాతం ఉత్తీర్ణత నమోదైంది. అమ్మాయిలు 91.52 శాతం ఉత్తీర్ణతతో అబ్బాయిల కంటే అధిక శాతం ఉత్తీర్ణత పొందారు. ఇక బాలురు 85.12 శాతం ఉత్తీర్ణత సాధించారు. మొత్తం విద్యార్థుల్లో 1.16లక్షల మంది విద్యార్థులకు 90 శాతం కంటే ఎక్కువ మార్కులు రావడం విశేషం. వీరిలో 24,068 మంది విద్యార్థులు 95 శాతానికి పైగా స్కోరు సాధించారు. తిరువనంతపురంలో అత్యధికంగా 99.91శాతం ఉత్తీర్ణత నమోదైంది. విజయవాడలో 99.04 %, చెన్నైలో 98.47 %, బెంగళూరులో 96.95 % వరుసగా ఉత్తీర్ణత నమోదైంది. గతేడాది కంటే ఈ సారి విద్యార్థులు 0.65 శాతం అధికంగా ఉత్తీర్ణత సాధించారు. విద్యార్థుల్లో అనారోగ్యకరమైన పోటీని నివారించేందుకు సీబీఎస్ఈ బోర్డు మెరిట్ జాబితాలను వెల్లడించడాన్ని నిషేధించిన సంగతి తెలిసిందే. ఇక త్వ-రలోనే పదో తరగతి పరీక్షల ఫలితాలను కూడా బోర్డు వెల్లడించనున్నట్లు అధికారులు తెలిపారు.

## ఈ జిల్లాల్లో పిడుగులతో వర్షాలు..



### వారందరికీ అలెర్ట్..

మంగళవారం శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల సంస్థ ఎండి రోణంకి కూర్మనాథ్ వెల్లడించారు. అలాగే రాయలసీమ జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి వర్షం పడే అవకాశం ఉందన్నారు. ఉరుములతో కూడిన వర్షం పడేపుడు ప్రజలు అప్రమత్తంగా ఉ ండాలన్నారు. పొలాల్లో పనిచేసే రైతులు, వ్యవసాయ కూలీలు, పశు -గొర్రెల కాపరులు చెట్ల క్రింద, బహిరంగ ప్రదేశాల్లో ఉండరాదని సూచించారు. సోమవారం సాయంత్రం 6 గంటల నాటికి అల్లూరి జిల్లా పాడేరులో 57.5మిమీ, ప్రకాశం జిల్లా కనిగిరిలో 52.5మిమీ, శ్రీసత్యసాయి జిల్లా సోమందేపల్లిలో 46.5మిమీ, బాపట్ల జిల్లా అద్దంకిలో 38.5మిమీ, ప్రకాశం చంద్రశేఖరపురంలో 38మిమీ, అల్లూరి జిల్లా కొయ్యురులో 29.7మిమీ చొప్పున వర్షపాతం నమోదైందన్నారు. దాదాపు 27 ప్రాంతాల్లో పిడుగులతో కూడిన వర్షం పడినట్లు తెలిపారు. ఏలూరు జిల్లా జీలుగుమిల్లిలో 41.2ళీ%జ%, తూర్పుగోదావరి జిల్లా సీతానగరంలో 41.1ళీ%జ%, తిరుపతి జిల్లా సూళ్లూరుపేటలో 40.8ళీ%జ%, నంద్యాల జిల్లా బనగానపల్లె, ప్రకాశం జిల్లా మార్కాపురంలో 40.6ళీ%జ%, కృష్ణా జిల్లా కంకిపాడు,ఎన్టీఆర్ జిల్లా జి. కొండూ-రులో 40.4ళీ%జ%, కోనసీమ జిల్లా కపిలేశ్వరపురంలో 40.3ళీ%జ%, శ్రీకాకుళం జిల్లా సారవకోటలో 40.2ళీ%జ% అధిక ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వెల్లడించారు.

# హబ్సిగూడ శ్రీ సాయి పబ్లిక్ స్కూల్ లో ఓటు హక్కు వినియోగించుకున్న ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి కుటుంబ సభ్యులు



హబ్సిగూడ, మే 13 ( వాస్తవ తెలంగాణ ):ఉప్పల్ నియోజకవర్గం లోని హబ్సిగూడ డివిజన్ లోని శ్రీ సాయి పబ్లిక్ స్కూల్ లో మల్కాజ్ గిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి , సతీమణి రాగిడి రజిని , కుమార్తె డాక్టర్ మౌనిక రెడ్డి లు సోమవారం ఉదయం తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఉప్పల్ నియోజకవర్గం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తో కలిసి డివిజన్లో ఉన్న పోలింగ్ బూత్ లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ ప్రజలు మళ్ళీ కెసిఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని అన్నారు. గత నాలుగు నెలల కాంగ్రెస్ పాలనపై ప్రజలు విరక్తి తో మళ్ళీ బిఆర్ఎస్ రావాలని ఆశిస్తున్నారు వెల్లడించారు. మల్కాజ్గిరి ప్రజలందరు తమ ఓటు హక్కును వి ని యె ా గి ం చు కో వా ల ని కోరారు.



# ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి



-ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్

**చిలుకానగర్, మే 13( వాస్తవ తెలంగాణ ):** మల్కాజిరి పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ఉప్పల్ నియోజకవర్గం లోని 368 పోలింగ్ కేంద్రం లో చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ కుటుంబ సమేతంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తో కలిసి ఓటు వినియోగించుకున్న చిహ్నం చూపించారు. ఈ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ చిల్కానగర్ డివిజన్ లోని పోలింగ్ బూత్ లను పర్యవేక్షించారు.ఎమ్మెల్యే , కార్పొరేటర్ లు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రజాస్వామ్యబద్ధంగా ఉన్న ఓటు హక్కును వినియోగించుకుని పోలింగ్ శాతాన్ని పెంచాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలందరూ మళ్ళీ కెసిఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారు.గత నాలుగు నెలల కాంగ్రెస్ పాలనపై ప్రజలు విరక్తి తో మళ్ళీ బిఆర్ఎస్ పార్టీ గెలవాలని కేసీఆర్ మళ్ళీ రావాలని కోరుకుంటున్నారని వెల్లడించారు.కాబట్టి మల్కాజ్గిరి పార్లమెంట్ ప్రజలందరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, కారు గుర్తుకు ఓటు వేసి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గారిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు..



# కాప్రా లో ఓటు హక్కు వినియోగించుకున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి






ఉప్పల్, మే 13 ( వాస్తవ తెలంగాణ ): కాప్రా డివిజన్ ఆదిత్య నగర్ లోని విజయ హై స్కూల్ బూత్ నంబర్ 43 లో సోమవారం ఉదయం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఓటు హక్కు వినియోగించుకున్నారు. సామాన్య ఓటర్ లాగా క్యూలో 30 నిమిషాలు నిలబడి ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విధిగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఓటు వేసిన అనంతరం ఉప్పల్, చిల్కానగర్, రామంతపూర్, హబ్సిగూడ, నాచారం, మల్లాపూర్, మీర్పేట్, కాప్రా తదితర ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళిని నాయకులు కార్పోరేటర్లతో కలిసి పరిశీలించారు మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి అత్యధిక మెజార్టీతో గెలుపొందుతారని ధీమా వ్యక్తం చేశారు.

# ఉప్పల్లో ఓటు హక్కు వినియోగించుకున్న కార్పొరేటర్ రజిత రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పరమేశ్వర్ రెడ్డి




ఉప్పల్, మే 13 ( వాస్తవ తెలంగాణ ): ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి , టిపిసిసి ప్రధాన కార్యదర్శి, ఉప్పల్ కార్పొరేటర్ రజితా పరమేశ్వర్ రెడ్డి లు సోమవారం ఉదయం ఉప్పల్ భరత్ నగర్ లోని 349 పోలింగ్ బూత్ లో తమ ఓటు ఎ ా క ు ు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిష్పక్షపాతంగా ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలుపొందుతారని ధీమా వ్యక్తం చేశారు.




# గట్టు విజయలక్ష్మి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుంది





**- ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పరమేశ్వర్ రెడ్డి**

ఉప్పల్ మే 13 ( వాస్తవ తెలంగాణ ): ఉప్పల్ భరత్ నగర్ ప్రాంతానికి చెందిన గట్టు విజయలక్ష్మి (65) ఓటు వేసేందుకు వచ్చి గుండెపోటుతో పోలింగ్ కేంద్రంలోనే కుప్పకూలింది. మరణించిన గట్టు విజయలక్ష్మి నివాసానికి సోమవారం సాయంత్రం ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పరమేశ్వర్ రెడ్డి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి కుటుంబానికి పార్టీ అండగా ఉండి అన్ని విధాల ఆదుకుంటామని పరమేశ్వర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులకు వెల్లడించారు. మరణించిన గట్టు విజయలక్ష్మి కుటుంబానికి ప్రభుత్వం తరఫున అన్ని విధాల సహాయం అందేలా చూస్తానని పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.

# రామంతపూర్ లో ఓటు హక్కు వినియోగించుకున్న కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు




రామంతపూర్, మే 13( వాస్తవ తెలంగాణ ): రామంతపూర్ ఇందిరానగర్ బూత్ నెంబర్ 286 లో కార్పొరేటర్ బండారు శ్రీవాణి, రామంతపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు వెంకట్ రావు కుటుంబ సభ్యులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు రామంతపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు బండారు వెంకట్రావు మాట్లాడుతూ మల్కాజ్గిరి పా ర్ల మెం ట్ నియోజకవర్గంలో బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ అత్యధిక మెజార్టీతో గెలుపొందుతారని ధీమా వ్యక్తం చేశారు. మల్కాజ్గిరి లో లో రాజేంద్రుడు ఢిల్లీలో మోడీ గెలుపొందుతారని మోడీ మరోసారి ప్రధానమంత్రి అవుతారని వెల్లడించారు.



# ఓటు హక్కు వినియోగించుకున్న మండ్ల కుటుంబ సభ్యులు



**తొలిసారి ఓటు హక్కు వినియోగించుకున్న మండ్ల సురేష్ బాబు తనయుడు మండ్ల మౌనేష్ తనయ మండ్ల జస్మిత.**

గూడూరు, వాస్తవ తెలంగాణ: చేగువేర ఫౌండేషన్ వ్యవస్థాపకులు,వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువ నేత మండ్ల సురేష్ బాబు కుటుంబ సభ్యులు సోమవారం ఉదయం తమ ఓటు హక్కును వియోగించుకున్నారు.మండ్ల సురేష్ బాబు తనయుడు మండ్ల మౌనీష్ తనయ మండ్ల జస్మిత తొలిసారిగా తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.స్థానిక జానకిరామ్ పేట వాటర్ ట్యాంక్ సమీపంలో ఉన్న ఎస్సి గురుకుల బాలికల వసతి గృహ ఆవరణంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో సాధారణ క్యూ లైన్లో వెళ్లి తమ ఓటును వేశారు.ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో జరుగు జనరల్ ఎన్నికల్లో వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమని,ప్రజల నాడి చూస్తే జగనన్న దీవెనలతో మేరిగ మురళి శాసనసభ కు మద్దిల గురుమూర్తి పార్లమెంటుకు వెళ్లడం ఖాయం అనే అభిప్రాయం వ్యక్తమవుతోందన్నారు

# ఉప్పల్ లో ఓటింగ్ పోలింగ్ సరళిని పరిశీలించిన పట్నం సునీత మహేందర్ రెడ్డి





ఉప్పల్, మే 13 (వాస్తవ తెలంగాణ ): మల్కాజ్ గిరి పార్లమెంటు ఎన్నికలలో భాగంగా ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గం లో ఓటింగ్ జరుగుతున్న తీరు, పోలింగ్ సరళిని మల్కాజ్గిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి తో కలిసి మధుయాష్కీ గౌడ్ , ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి లు పరిశీలించారు.

## నాచారంలో ఓటు హక్కు వినియోగించుకున్న కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్

నాచారం, మే 13 (వాస్తవ తెలంగాణ ): నాచారంలోని సెయింట్ పీటర్స్ పాఠశాలలో తమ ఓటు హక్కు వినియోగించుకున్న నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజన శేఖర్ మరియు బారాసా గ్రేటర్ నాయకులు సాయి జన్ శేఖర్ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విధిగా ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. మల్కాజ్గిరి పార్లమెంటు నియోజకవర్గం లో డిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి అత్యధిక మెజార్టీతో గెలుపొందుతారని ధీమా వ్యక్తం చేశారు. శాసనసభ ఎన్నికల్లో బండారి లక్ష్మారెడ్డికి నాచారం నుండి ఇచ్చిన మెజార్టీని రాగిడి లక్ష్మారెడ్డికి ఇచ్చి తీరుతామని స్పష్టం చేశారు.



## ఓటు వేసిన పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి దంపతులు.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం : టిసిసిపి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సంగారెడ్డి పట్టణంలోని రాంనగర్ లోని ప్రభుత్వ నూతన ఉన్నత పాఠశాలలో తన ఓటు హక్కును సోమవారం వినియోగించుకున్నారు ఆయన మాట్లాడుతూ. మెదక్ పార్లమెంట్ నుంచి అభ్యర్థి నీలం మధు విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. సంగారెడ్డి లో ఉన్నటువంటి యువత కూడా నీలం మదుకు ఆకర్షితులై ఓటు వేశారని ఆయన తెలిపారు.



## ఓటు వేసిన అదనపు కలెక్టర్ దంపతులు చంద్రశేఖర్



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి మాణిక్యం :సంగారెడ్డి పట్టణంలోని 105వ వార్డు పోలింగ్ కేంద్రంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ దంపతులు సోమవారం తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఓటును బాధ్యతాయుతంగా వేయాలని సూచించారు ఓటింగ్ శాతం పెరిగేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ప్రజలు దూర ప్రాంతాల నుంచి కూడా వచ్చి తమ సొంత విలేజ్లో ఓటు వేస్తున్నారని అది గమనించి అందరూ యూతు అభ్యర్థులు ఎక్కువ శాతం ఓటింగ్లో పాల్గొన్నారు. అందుకు ఓటింగ్ శాపం పెరగాలంటే అందరూ ఓటింగ్ కంపల్సరీ వేయాలని సూచించారు.

## విజయలక్ష్మి కుటుంబానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేయూత



ఉప్పల్, మే 13( వాస్తవ తెలంగాణ ): ఉప్పల్ పట్టణం చెందిన ఓల్డ్ భరత్ నగర్ లోని గట్టు విజయలక్ష్మి సోమవారం బూతు నెంబర్ 349లో ఓటు వేసిన అనంతరం గుండెపోటుతో మృతి చెందిన గట్టు విజయలక్ష్మి కి కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. విషయం తెలుసుకున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి వెంటనే స్పందించి ఆ కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకుంటామని బండారి లక్ష్మారెడ్డి సేవా ట్రస్ట్ ద్వారా వారి ప్రతినిధులకు ఆదేశించడం జరిగింది. వారికి అన్ని విధాలుగా ఆ కుటుంబాన్ని ఆదుకోవాల్సిందిగా వారి ప్రతినిధులను ఆదేశించడం జరిగింది. కొంత నగదు సహాయం కూడా ఇచ్చి ఆ కుటుంబాన్ని ఆదుకుంటామని, ప్రభుత్వం నుండి రావాల్సిన సహాయ సహకారాలకు పూర్తిగా సహకరిస్తారని కుటుంబానికి అండగా ఉంటారని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప్పల్ డివిజన్ బిఆర్ఎస్ నాయకులు ఆకుల మహేందర్, సుక్క కిరణ్, భాషపల్లి నిరంజన్ చారి, కడిగే శేఖర్, కంచర్ల శ్రీనివాస్, ఉల్చ రాజు, తోట రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే జిఎంఆర్

పటాన్‌చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్: పటాన్ చెరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు వినిగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు





## మీ అమూల్యమైన ఓటుతో సమర్థవంతమైన నాయకుని ఎన్నుకోండి : రాష్ట్ర నాయకులు చంద్రశేఖర్ ముదిరాజ్

మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కొనయాపల్లి గ్రామ%శీ%లో రాష్ట్ర బిజేపి సినియార్ నాయకులు భాషబోయిన చంద్ర శేఖర్ ముదిరజ్ తన కుటుంబ సభ్యులు,గ్రామ నాయకులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు, సార్వత్రిక ఎన్నికల సందర్భంగా గ్రామా%శీ%లోనీ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ బూతులో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరు ఫోటో హక్కును ప్రతి ఒక్కరూ ఓటు వేసి ఆ హక్కును సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు, సమర్థవంతమైన నాయకుడిని ఎన్నుకోవడానికి ఓటు హక్కు ఇంత ఘనం ఉపయోగపడుతుందని ప్రతి ఒక్కరు సార్వత్రిక ఎన్నికల్లో ఓటు హక్కును సద్విని చేసుకోవాలని ఆయన సూచించారు, ఈ కార్యక్రమంలో గ్రామ బిజేపి నాయకులు, యువకులు తిరుపతి, తదితరులు ఓటు హక్కును వినియోగించుకున్నారు



## ఓటేసిన బీఆర్ఎస్ మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి

పటాన్‌చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఓ పోలింగ్ కేంద్రంలో మెదక్ బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటు వేయాలని ఆయన కోరారు.





## సీతారాముల కళ్యాణం వేడుకలు.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి : సంగారెడ్డి లోని శ్రీరామ మందిరంలో సీతారాముల కళ్యాణం వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. శ్రీరాముని జన్మ నక్షత్రమైన పునర్వసు నిర్మించుకొని ఆలయంలో సీతారాముల కళ్యాణం ఉత్సవ వేడుకలు జరిపినట్లు నిర్వాహకులు తెలిపారు. కళ్యాణ కట్ట అవశేషాలను అర్చకులు భక్తులకు వివరించారు. భక్తులకు శ్రీరామ యొక్క విశిష్టత సినిమా పెద్దలకు భేదం లేకుండా అందరూ తెలుసుకోవాలని ఆయన తెలిపారు

## వెబ్ కోస్టింగ్ ద్వారా ఎన్నికల పరిశీలించిన కలెక్టర్



సంగారెడ్డి వాసవి తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం : సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయం నుంచి వెబ్ కాస్టింగ్ ద్వారా పార్లమెంట్ ఎన్నికలను ప్రక్రియను కలెక్టర్ వల్లూరు ప్రాంత య ఎస్పీ రూపేష్ సోమవారం పరిశీలించారు జిల్లాలోని పోలింగ్ బూత్లలో ఓటింగ్ శాతం పరిశీలించి నేరుగా అక్కడ నుంచి ప్రత్యేకంగా చూశారు జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగినట్లు కలెక్టర్ వల్లూరు క్రాంతి ఎస్పీ రూపీస్ తెలిపారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో 71.33 మెదక్. 71 91% జహీరాబాద్ పోలింగ్ శాతం నమోదైనట్లు తెలిపారు

## కుటుంబ సభ్యులతోకలిసి ఓటు హక్కు వినియోగించుకున్న : మండల అధ్యక్షుడు బాబుల్ రెడ్డి



తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : మెదక్ పార్లమెంట్ లోక్ సభ ఎన్నికల సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి కి మద్దతుగా తూప్రాన్ మండలం యావపూర్ గ్రామంలోనీ ప్రభుత్వ పాఠశాలలో తూప్రాన్ మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బాబుల్ రెడ్డి కుటుంబ సమేతంగా వారి య్నొక్క ఓటు హక్కు వినియోగించుకోవడం జరిగిందని తెలిపారు, పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ నుంచి వెంకట్రాంరెడ్డి భారీ మెజారిటీతో విజయం సాధించడం ఖాయమని భీమా వ్యక్తం చేశారు

## కుటుంబ సభ్యులతో ఓటు వేసిన : వైస్ ఎంపీపీ విఠల్ రెడ్డి యంజల సుధాకర్ రెడ్డి



మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిది నవీన్: మెదక్ జిల్లా మనోహరబాద్ మండలం కోనయాపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో కుటుంబ సభ్యులతో కలిసి మండల వైస్ ఎంపీపీ యంజల విఠల్ రెడ్డి,యాంజల సుధాకర్ రెడ్డి లు వారు వారి కుటుంబ సభ్యులతో కలిసి వారి యొక్క అమూల్యమైన ఓటు హక్కును సోమవారం వినియోగించుకున్నారు, వారు మాట్లాడుతూ. మెదక్ పార్లమెంట్ నుంచి అభ్యర్థి నీలం మధు విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. మనోహరబాద్ మండలంలో ఉన్నటువంటి యువత కూడా నీలం మదు చేసిన సేవలకు ఆకర్షితులై నీలం మధుకు యువత భారీగా ఓట్లు వేశారని వారు తెలిపారు.

## బిఆర్ఎస్ పార్టీ ఆద్వర్యంలో డబ్బేట లక్ష్మిపుట్టిన రోజు వేడుకలు.



కార్యాచరణ నాయకులు రమేష్ గౌడ్ బిఆర్ఎస్ పార్టీ.

ముఖ్య అతిథూలుగా పార్టీ ఇంచార్జీ లక్ష్మణ్ రాజు.

కుకునూరుపల్లి మండల వాస్తవ తెలంగాణ న్యూస్: సిద్దిపేట జిల్లా రాయవరం గ్రామం లో దివ్యంగురాలు దబ్బేట లక్ష్మి పుట్టిన రోజునూ తెలుసుకొని ఈ సందర్భంగా రాయవరం బిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు రమేష్ గౌడ్ దాబ్బేట లక్ష్మీ పుట్టిన రోజు తెలుసుకొని ,లక్ష్మి సంతోషం కోసం కేక్ కటింగ్ చేయించి రమేష్ గౌడ్ తన స్వంత ఖర్చులతో పుట్టిన రోజు వేడుకలను పార్టీ ఇంచార్జ్ లక్ష్మణ్ రాజు, గ్రామ అద్యక్షులు, నాయకులు, కార్యకర్తల, ఆధ్వర్యంలో ధబ్బేట లక్ష్మీ చేత కేక్ కటింగ్ చేయించి తన పుట్టిన రోజు వేడుకలు జరిపించారు. ఈ విధంగా పుట్టిన రోజు వేడుకలు జరిపించందుకు గానూ లక్ష్మీ సంతోషం తో అందరికీ కృతజ్ఞతలు తెలిపింది.

## రాయవరంలో పార్టీల ప్రచారం, ఓటర్ల పై యువకుల ప్రోద్బలం తో పెరిగినా ఓటింగ్ శాతం.

### ప్రశాంతంగా ముగిసినా పోలింగ్

కుకునూర్పల్లి మండల వాస్తవ తెలంగాణ న్యూస్ : సిద్దిపేట జిల్లా రాయవరం గ్రామం లో ఓటింగ్ శాతం గణనీయంగా పెరిగింది. ఓటర్ల పై యువకులు చేసినా అవగాహన తో ఓటింగ్ లో పల్గొనలన్నా ఆసక్తి తో మరియు వివిధా పార్టీల ప్రచారం, కచ్చితంగా ఓటింగ్ లో పాల్గొనలన్నా ప్రోద్బలం కూడా ప్రజలపై ప్రభావం కారణం వాళ్ళ ప్రజల్లో చైతన్యం, పరిజ్ఞానం తో ఓటింగ్ శాతం గణనీయంగా పెరిగింది.రాయవరం లో మొత్తం ఓటర్లు 1042 ఉండగా అందులో 949మంది ఓటర్లు పాల్గొన్నారు. 91%శాతం తో ఓటింగ్ ముగిసింది. ఇందులో ఆరోగ్యా కారణాల వల్ల,మరియూ కొంతమంది హాస్పిటల్, కారణాల వల్ల 91% శాతం తో ప్రశాంతంగా ముగిసింది.



# గెలుపు పై నీలం మధు ధీమా





పటాన్ చెరు నియోజకవర్గంలో పోలింగ్ సెంటర్లను సందర్శించిన ఎంపీ అభ్యర్థి నీలం మధు మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు ఎన్నికలలో భాగంగా సోమవారం పటాన్ చెరు నియోజకవర్గంలో పర్యటించారు. పటాన్ చెరులోని గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ, జిహెచ్ఎంసి ఆఫీసు, మండల ప్రజా పరిషత్ ప్రైమరీ స్కూల్, ఎంపీడీవో ఆఫీస్ సముదాయం, శాంతినగర్ మంజీరా హై స్కూల్, జిన్నారం మండలం గడ్డపోతారం, జిన్నారం మండలంలోని పలు పోలింగ్ సెంటర్లను నీలం మధు సందర్శించారు. ఆయా సెంటర్లలో ఓటింగ్ సరళిని పరిశీలించారు. పేదింటి బిడ్డ అయిన తను, ఈ ఎన్నికలలో గ్రాండ్ విక్టరీ సాధించి, మెదక్ గడ్డపై హిస్టరీ క్రియేట్ చేయబోతున్నానని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# కుటుంబం తో కలిసి ఓటు వేసిన: మాజీ సర్పంచుల పురం ఉపాధ్యక్షులు , నత్తి మల్లేష్ ఎంపీటీసీ లావణ్య ముదిరాజ్



మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : మెదక్ పార్లమెంట్ లోక్ సభ ఎన్నికల సందర్భంగా భారతీయ జనతా పార్టీ అభ్యర్థి రఘునందన్ రావు కి మద్దతుగా మనోహరబాద్ మండలం కళ్ళకల్ గ్రామంలోనీ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటుచేసిన ఎన్నికలకు కళ్ళకల్ గ్రామం మాజీ సర్పంచ్ రాష్ట్ర సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు నత్తి మల్లేష్ ముదిరాజ్ , ఎంపీటీసీ నత్తి లావణ్య వారి కుటుంబ సభ్యులతో కలిసి వారి య్నొక్క అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకోవడం జరిగిందని తెలిపారు, పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ నుంచి బిజెపి అభ్యర్థి రఘునందన్ రావు భారీ మెజారిటీతో విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు

# కుటుంబ సభ్యులతోకలిసి ఓటు హక్కు వినియోగించుకున్న :మాజీ ఎంపీటీసీ ర్యకల కృష్ణ గౌడ్



మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : మెదక్ పార్లమెంట్ లోక్ సభ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు కు మద్దతుగా మనోహరాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో మనోహరాబాద్ మండల మాజీ ఎంపీటీసీ ర్యాకల కృష్ణ గౌడ్ కుటుంబ సవేంతంగా వారి య్నొక్క ఓటు వినియోగించుకోవడం జరిగిందని తెలిపారు, పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ నుంచి నీలం మధు భారీ మెజారిటీతో విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు

# భారీ వర్షంతో గుజరాత్, కోల్‌కతా మ్యాచ్ రద్దు.. టైటాన్స్ ఇక ఇంటికే.



ఐపీఎల్ 17వ సీజన్ 63వ మ్యాచ్ లో భాగంగా సోమవారం ( మే 13) గుజరాత్ టైటాన్స్, కోల్ కతా నైట్ రైడర్స్ జట్ల మధ్య జరగాల్సిన మ్యాచ్ అనూహ్యంగా రద్దైంది. షెడ్యూల్ ప్రకారం మ్యాచ్ రాత్రి 7:30 గంటలకు ప్రారంభం కావాల్సి ఉంది. కానీ వర్షం కారణంగా టాస్ కూడా పడలేదు. వర్షం ఆగుతుందని చాలాసేపు ఎదురుచూశారు. కానీ ఎంతకూ వర్షం ఆగకపోవడంతో మ్యాచ్ ను రద్దు చేస్తున్నట్లు అంపైర్లు ప్రకటించారు. ఈ విషయాన్ని ఐపీఎల్ సోషల్ మీడియా ద్వారా తెలియజేసింది. ఈ మ్యాచ్ రద్దుతో ఐపీఎల్ 17వ సీజన్ నుంచి గుజరాత్ టైటాన్స్ఇంటి బాట పట్టింది. గుజరాత్ టైటాన్స్‌కి ఇది డూ ఆర్ డై మ్యాచ్. టోర్నీలో తమ సవాల్‌ను నిలబెట్టుకోవాలంటే గుజరాత్‌కు కోల్‌కతాపై గెలవాల్సిన అవసరం ఉంది. అయితే మ్యాచ్‌కు ముందే నరేంద్ర మోదీ స్టేడియంతో పాటు పరిసర ప్రాంతాల్లో వర్షం కురిసింది. ఈ వర్షం బ్యాటింగ్ గుజరాత్‌పై సాగింది. సుదీర్ఘ నిరీక్షణ తర్వాత, ఎట్టకేలకు నీలేజా మ్యాచ్‌ను అధికారికంగా రద్దు చేసినట్లు ప్రకటించింది. దీంతో ఇరు జట్లకు, ఎన్నో ఆశలతో మ్యాచ్‌ని వీక్షించేందుకు వచ్చిన క్రికెట్ అభిమానులకు నిరాశే ఎదురైంది. మరోవైపు వరుస విజయాలతో %ఖఖ=% ఇప్పటికే ప్లేఆఫ్స్‌కు చేరుకుంది. పాయింట్ల పట్టికలో కేకేఆర్ 18 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచింది. కాబట్టి గుజరాత్‌పై గెలిచి టాప్ 2లో తమ స్థానాన్ని పటిష్టం చేసుకోవాలని కోల్ కతా భావించింది. కానీ ఆ జట్టు ఆశలపై కూడా వర్షం నీళ్లు చల్లింది.

# చిట్కుల్ లో ఓటు వేసిన కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు.

తల్లిదండ్రుల స్మారక విగ్రహాల వద్ద ఆశీర్వాదం తీసుకున్న ఎంపీ అభ్యర్థి మధు





పటాన్‌చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్: మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ఓటు హక్కును వినియోగించుకునున్నారు. ఓటు వేసే ముందు తల్లిదండ్రులు నిర్మల్, రాధా స్మారక విగ్రహాల వద్ద పూలమాలలతో నివాళులర్పించి, ఆశీర్వాదం తీసుకున్నారు. తన స్వగ్రామం పటాన్ చెరు అసెంబ్లీ నియోజకవర్గం పరిధి చిట్కుల్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రంలో నీలం మధు ఓటు వేశారు. ఆయన సతీమణి కవితతో కలిసి ఓటు హక్కును వినియోగించుకునున్నారు. ఈ సందర్భంగా నీలం మధు మీడియాతో మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఓటు బాధ్యతాయుతమైందని, అలాంటిది ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. పోలింగ్ కేంద్రాల్లో జరుగుతున్న ఓటింగ్ సరళని కూడా పరిశీలించమన్నారు. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ కు ఓటర్లు భారీ ఎత్తున విచ్చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. ఎన్నికల అధికారులు కూడా ఓటర్లకు అన్ని రకాల ఏర్పాట్లను చేయడం జరిగిందన్నారు. ప్రజా పాలనను ప్రజలు తప్పకుండా ఆశీర్వదిస్తారని గెలుపు పై నీలం మధు ధీమా వ్యక్తం చేశారు.

# ఓటు హక్కు వినియోగించుకున్న :మాజి రాష్ట్ర సర్పంచుల ఫోరం అధ్యక్షుడు చిట్కుల మహిపాల్ రెడ్డి



మనోహరాబాద్ పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ మనోహరాబాద్ మండల వ్యాప్తంగా ప్రశాంతంగా ముగిసాయి.మండల కేంద్రం మనోహరాబాద్ మాజీ సర్పంచ్ మహిపాల్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ కృష్ణ గౌడ్ పలువురు ప్రజాప్రతినిధులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కాళ్లకల్ లో ఎంపీపీ పురం నవనీత రవి,ఎంపీటీసీ లావణ్య,మాజీ సర్పంచ్ మల్లేష్ లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలం లోని ఆయా గ్రామాలలో ఉదయం నుండే ఓటర్లు ఓటు వేయడానికి కేంద్రాల వద్దకు చేరుకున్నారు. మండలంలోని పరికిబండ గ్రామంలోని 304పోలింగ్ బూత్ లో ఈవీఎం మిషన్ మోరాయించడం తో 45నిమిషాలు ఆలస్యంగా పోలింగ్ ప్రారంభం అయింది. ఎలాంటి అవాంఛనియ ఘటనలు జరగకుండా పోలీసులు భద్రత ఏర్పాట్లు చేశారు.సాయంత్రం 5 గంటల వరకు 71శాతానికి పైగా ఓటు నమోదు అయింది పూర్తి వివరాలు ఇంకా అధికారికంగా విలువడాల్సి ఉంది.

# ఓటు వేసిన ఎస్పీ రూపేష్ దంపతులు



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :సంగారెడ్డి లోని పోలింగ్ బూత్ నెంబర్ 106 లో ఎస్పీ రూపేష్ దంపతులు సోమవారం ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని చెప్పారు. ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును బాధ్యతగా వినియోగించుకోవాలని కోరారు. ఎన్నికలలో మీకు నచ్చిన వ్యక్తికి ఓటు వేసి ఓటు హక్కును వినియోగించుకోవడం రాజ్యాంగంలోని ముఖ్య అంశమని ఆయన తెలిపారు. యువకులు ముఖ్యంగా ఓట్ల సమయంలో ఏర్పాట్లు చూస్తూ ముందంజలో ఉండాలని యువతకు పిలుపునిచ్చారు.

# ప్రశాంతంగా ముగిసిన పోలింగ్.. తెలంగాణలో పెరిగిన ఓటింగ్ శాతం..



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రశాంతంగా పోలింగ్ ముగిసింది. ఎక్కడ ఎలాంటి సమస్యలు లేకుండా రాష్ట్రవ్యాప్తంగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. లా అండ్ ఆర్డర్ విషయంలో పోలీసుల సహకారం పూర్తిగా అందిందని ఎన్నికల ప్రధానాధికారి వికాస్ రాజ్ తెలిపారు. 2019తో పోల్చితే ఐదు నుంచి 10 శాతం పోలింగ్ పెరిగే అవకాశం ఉంటుంది అన్నట్లుగా అంచనా వేస్తున్నారు ఎన్నికల అధికారులు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రశాంతంగా పోలింగ్ నమోదయింది. 17 పార్లమెంటు స్థానాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, మొదటి ఒకటి రెండు గంటలు ఈవీఎంలు మొరాయించిన తరువాత పూర్తిస్థాయిలో సజావుగా పోలింగ్ జరిగింది. దీనికి తోడు రోజంతా వాతావరణం కూడా ఓటర్లకు సహకరించడంతో 2019 తో పోల్చితే 2024 లోక్‌సభ ఎన్నికల్లో పోలింగ్ ఐదు నుంచి పది శాతం పెరిగే అవకాశం ఉంటుంది అన్నట్లుగా అధికారులు అంచనా వేస్తున్నారు. ఉదయం ఏడు గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 6 గంటల వరకు ఎక్కడ ఎలాంటి సమస్యలు లేకుండా జరిగింది. అయితే మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలైన 5 పార్లమెంట్ స్థానాల్లోని 13 అసెంబ్లీ నియోజకవర్గాలైన అదిలాబాద్ పార్లమెంట్ లోని సిర్పూర్, ఆసిఫాబాద్, పెద్దపల్లిలో చెన్నూర్, బెల్లంపల్లి, మంచిర్యాల, మంథని, వరంగల్ పార్లమెంట్ పరిధిలో భూపాలపల్లి, మహబూబ్ బాద్ పార్లమెంట్ పరిధిలో ములుగు, పినపాక, ఇల్లందు, భద్రాచలం, ఖమ్మం పార్లమెంట్ పరిధిలో కొత్తగూడెం, అశ్వారావుపేటలో సాయంత్రం నాలుగు గంటలకి ముగిసింది. ఒక నాలుగు ఐదు పోలింగ్ స్టేషన్స్ మినహాయిస్తే నాలుగు గంటలకు ముగిసిన 13 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఉన్న అన్ని పోలింగ్ కేంద్రాల్లో నాలుగు గంటలకే దాదాపుగా ఓటర్లంతా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మిగిలిన 106 స్థానాల్లో సాయంత్రం ఆరు గంటలకు పోలింగ్ జరిగినట్లు సీఈఓ వికాస్ రాజ్ వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆరు గంటలకు పోలింగ్ ముగిసిన 14వందల పోలింగ్ కేంద్రాల్లో ఇంకా క్యూ లైన్లలో ఓటర్లు ఉన్నారన్నారు సీఈఓ. పోలింగ్ ప్రక్రియ సజావుగా జరిగిందని వాతావరణం కూడా సహకరించిందని సీఈవో అన్నారు. లా అండ్ ఆర్డర్ లో కూడా ఎలాంటి ఇబ్బంది రాలేదని, రాత్రి 7 గంటల తరువాత ఓటింగ్ డేటా ఎంట్రీ స్టార్ట్ అవుతుందన్నారు. పోలింగ్ రోజు 400 వందల ఫిర్యాధు రాగా 38 ఎఫ్ఐఆర్‌లు నమోదు అయినట్టు ప్రకటించారు. అదేవిధంగా 2వందలకు పైగా %జ% విజిల్ ద్వారా ఫిర్యాదులు వచ్చాయన్నారు. ఇక ఎన్నికల్లో రూ. 330 కోట్లు సీజ్ అయ్యాయని, అర్ధరాత్రి వరకు పోలింగ్ శాతం గంట గంటకు మారుతుందన్నారు. మే14 మధ్యాహ్నం వరకు సరైన పోలింగ్ శాతం చెప్పడానికి అవకాశం ఉంటుందని తెలిపారు.స్ట్రాంగ్ రూం లకుః ఈవీఎంల తరలింపులో వాహనాలకు %ఱూ% ఉంటుందని, పటిష్టమైన బందోబస్తు నడుమ ఈవీఎంలను అర్ధరాత్రి లోపు స్ట్రాంగ్ రూములకు తరలిస్తామన్నారు వికాస్ రాజ్. మే 14వ తేదిన పోలింగ్ పై స్క్రూటినీ ఉంటుందన్నారు. ఇక జరిగినటువంటి పోలింగ్‌పై అబ్జర్వర్ల నిర్ణయం తర్వాత రీపోలింగ్ ఉంటుందా లేదా అన్నది ప్రకటిస్తామన్నారు. అయితే, ఇప్పటికీ రాష్ట్రంలో ఎక్కడ కూడా రీపోలింగ్ నిర్వహించేటువంటి పరిస్థితులు జరగలేదన్నారు సీఈవో. రాష్ట్ర వ్యాప్తంగా 44 కౌంటింగ్ కేంద్రాలు అదే కౌంటీ కేంద్రాల వద్ద 44 స్ట్రాంగ్ రూమ్ లు ఉన్నాయని వాటి దగ్గర కూడా పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేసి 24 గంటల పాటు సీసీటీవీ మానిటరింగ్ ఉంటుందన్నారు అదేవిధంగా మూడంచెల బందోబస్తు సైతం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.హైదరాబాద్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి మాధవిలతపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. నిజామాబాద్, జహీరాబాద్ లలో కేసులు అయ్యాయని, మిగిలిన చోట్ల చెదురు మదురు ఘటనలు తప్పా, తీవ్రమైన ఘటనలు ఎక్కడ జరగలేదన్నారు. 2019 తో పోల్చితే 2024లో పోలింగ్ శాతం ఎక్కువగా జరిగిందని సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు సీఈవో వికాస్ రాజు.

# ఓటు వేసిన ఎస్పీ రూపేష్ దంపతులు.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :సంగారెడ్డి లోని పోలింగ్ బూత్ నెంబర్ 106 లో ఎస్పీ రూపేష్ దంపతులు సోమవారం ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని చెప్పారు. ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును బాధ్యతగా వినియోగించుకోవాలని కోరారు. ఎన్నికలలో మీకు నచ్చిన వ్యక్తికి ఓటు వేసి ఓటు హక్కును వినియోగించుకోవడం రాజ్యాంగంలోని ముఖ్య అంశమని ఆయన తెలిపారు. యు-ువకులు ముఖ్యంగా ఓట్ల సమయంలో ఏర్పాట్లు చూస్తూ



ముందంజలో ఉండాలని యువతకు పిలుపునిచ్చారు.

# ఓటు హక్కు వినియోగించుకున్న మాజీ ఎమ్మెల్యే



వాస్తవ తెలంగాణ న్యూస్ రిపోర్టర్ సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో:సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో కల్హేర్ మండలంలోని ఖానాపూర్ (%ఖ%) గ్రామంలో తమ కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్న నారాయణఖేడ్ నియోజకవర్గం శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు వారి సతీమణి జయశ్రీ రెడ్డి గారు వారి కుమారుడు రోషన్ రెడ్డి ఉన్నారు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ. ఓటు హక్కు అనేది భారత రాజ్యాంగం మనకు ఇచ్చిన హక్కు అని అందరు ఓటు హక్కుకు వినియోగించుకోవాలని కోరారు

# ఓటు హక్కు వినియోగించుకున్న కాంగ్రెస్ అభ్యర్థి రఘురాం రెడ్డి

ఖమ్మం,వాస్తవ తెలంగాణ : కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. సోమవారం మహబూబాబాద్ మండలం మాదాపురం గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాల పోలింగ్ కేంద్రం(బూత్ నంబర్ 282) లో ఓటేశారు. పలు పోలింగ్ కేంద్రాల సందర్శన నగరంలోని నృసింహస్వామి దేవాలయానికి సోమవారం ఉదయం వెళ్లి.. రామ సహాయం రఘురా%శీ% రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం 57 వ డివిజన్ లోని పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు. ఆ తర్వాత బొక్కలగడ్డ, సుందరయ్య నగర్, శ్రీనివాస నగర్, ముస్తఫా నగర్, తుమ్మల గడ్డ, మామిళ్ళగూడెం, వీడివోస్ కాలనీ, బల్లేపల్లి, పాండురంగాపురం, రఘునాథపాలెం మండలం మంచుకొండ, ఈర్లపూడి, వీవీ. పాలెం, చింతకాని మండలం పొద్దుటూరు, చింతకాని, బోనకల్ మండలం రావినూతల, జానకీ పురం, వైరా మండలం పాలడుగు వైరా, రెబ్బవరం, తల్లాడ, ఏన్కూరు మండల కేంద్రాలు, జూలూరు పాడు మండల%శీ% పడమటి నరసింహాపురం పోలింగ్ సెంటర్లను సందర్శించారు. ఎన్నికల నియమావళిని పాటిస్తూ.. మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఆయా కేంద్రాల్లో పోలింగ్



సరళని పరిశీలించారు. ఆయన వెంట వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, నాయకులు బొర్రా రాజశేఖర్, తదితరులు ఉన్నారు.

# బోరంచ లో ప్రశాంత ఓటు హక్కును వినియోగించుకున్న గ్రామ యువకులు



సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో మే 13 వాస్తవ తెలంగాణ న్యూస్ రిపోర్టర్: సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో మానూర్ మండలం పరిధిలో బోరంచ గ్రామంలో గ్రామ పెద్దలు గ్రామస్తులు యువత యువకులు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకుంటున్నారు ఓటు అనేది సామాన్యులు స్వరమని, పాలకులని ప్రశ్నించేందుకు తప్పకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని స్థానిక యువకులు సూచించారు. ప్రజాస్వామ్యాన్ని రక్షంచుకోవాలంటే మతతత్వనికో, ప్రాంతీయతత్యనికో, కులతత్వానికో, ఇతరాత్ర ప్రలోభాలకు లొంగకుండా ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని కోరారు.

# పిడుగుపాటుతో చనిపోయిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఖేఢ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో మే 13 వాస్తవ తెలంగాణ న్యూస్ రిపోర్టర్: సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో శంకరంపేట్ (%ూ%) మండలం రామోజీ పల్లి గ్రామానికి చెందిన పలంచ శ్రీ రాములు, విశాల్, ఆదివారం జరిగిన పిడుగుపాటుతో మృతి చెందిన విషయం తెలుసుకున్న నారాయణఖేడ్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబాన్ని ధైర్యాన్ని ఇచ్చారు .ఈ కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్, అంబట్టి వెంకటేశం,నాయకులు ఎంపీటీసీ యాకూబ్, పార్టీ అధ్యక్షుడు పలాంఛ శంకర్, యువ నాయకులు రమేష్, శేఖర్ తదితరులు



పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ గ్రీన్ ఆధ్వర్యంలో మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

ఆర్మూర్ మే13, వాస్తవ తెలంగాణ న్యూస్ : ఆర్మూర్ పట్టణంలోని లయన్స్ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ గ్రీన్ ఆధ్వర్యంలో ఎన్నికల్లో విధులు నిర్వహిస్తున్న పోలీస్ ఫోర్స్ మరియు వివిధ అధికారులకు 1500 మజ్జిగ ప్యాకెట్లను అందజేయడం జరిగిందనీ అధ్యక్షులు జెంటిల్ కిడ్స్ ప్రకాష్ తెలిపినారు అనంతరం వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ నివేదన్ మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యంలో తమ విధులు నిర్వహించడానికి విచ్చేసిన అధికారులకు వారి దాహార్తిని తీర్చేందుకు మజ్జిగా ప్యాకెట్లను పంపిణీ చేయడం చాలా సంతోషం గా ఉందని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో చేపూర్ గణేష్ తదితరులు




# ఖేడ్ మునిసిపల్ లో ఎన్నికల కేంద్రాన్ని పరిశీలించిన ఖేఢ్ ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవ్ రెడ్డి

వాస్తవ తెలంగాణ న్యూస్ రిపోర్టర్ సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో: సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో నారాయణఖేడ్ మున్సిపల్ లో 176.175.174 బూతులతో ఎన్నికల కేంద్రాన్ని పరిశీలించిన నారాయణఖేడ్ నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ పి సంజీవ్ రెడ్డి పరిశీలించారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో ఎన్నికల నిర్వహణ గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ.బి రాజు యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు.హరిలాల్ డీలర్.దిల్దర్ ఖాన్ . వహిద్..మైపాల్ రెడ్డి.అసిఫ్. శ్రీనివాస్. రాజు.. ఆరిఫ్. షాఫీ.



మనోహర్,నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# ఓటు హక్కును వినియోగించుకున్న పార్లమెంట్ ఇన్చార్జి మద్ది శ్రీనివాస్ రెడ్డి



ఖమ్మం వాస్తవ తెలంగాణ : ఖమ్మం రూరల్ మండలం, గోళ్ళపాడు గ్రామంలో తన ఓటు హక్కును వినియోగించుకున్న, ఖమ్మం పార్లమెంట్ ఇంచార్జ్ / రాష్ట్ర అధికార ప్రతినిధి, ప్రముఖ న్యాయవాది డా// మద్ది శ్రీనివాస్ రెడ్డి ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని, ఖమ్మం రూరల్ మండలం, గోళ్ళపాడు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఖమ్మం పార్లమెంట్ ఇంచార్జ్ / రాష్ట్ర అధికార ప్రతినిధి డా// మద్ది శ్రీనివాస్ రెడ్డి గారు తన ఓటు హక్కును కుటుంబ సమే-ంతంగా వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా మద్ది మాట్లాడుతూ, ఓటు వినియోగించుకోవడం ప్రతి ఒక్క పౌరుని బాధ్యత అని , ఓటు హక్కుని నిర్బంధం చేయాల్సిన అవసరం కూడా ఉందని అన్నారు. అదే విధంగా సింగపూర్ లాంటి దేశాలలో ఓటు వేయని వారి పేర్లను వెంటనే ఓటర్ లిస్ట్ నుంచి తొలగిస్తారని , బెల్జియం లాంటి దేశంలో ఓటు వేయకుంటే ఫైన్ విధిస్తారని, నాలుగు సార్లు ఓటు వేయకపోతే జైలు శిక్ష కూడా విధిస్తారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. భవిష్యత్తులో ఎన్నికల కమిషన్ భారతదేశంలో కూడా కఠిన నిబంధన పెట్టి ఓటు హక్కు అందరు వినియోగించుకునెల చేయాల్సిన అవ-సరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ రైతు విభాగం అధ్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మద్ది గంగిరెడ్డి, దాసరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా ఓటు వేసి ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు




వాస్తవ తెలంగాణ ఖమ్మం :కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్, రఘురాం రెడ్డి ల కు ఓట్లేసిన ప్రతి ఒక్కరికిధన్యవాదములు దాదాపు నెల రోజుల నుండి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థులు పోరిక బలరాం నాయక్, రామ సహాయం రఘురాం రెడ్డి మద్దతుగా ప్రచారం చేసి, కృషిచేసి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఓటు హక్కు వినియోగించుకున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని డిసిసిబి డైరెక్టర్, కామేపల్లి మాజీ జడ్పిటిసి మేకల మల్లిబాబు యాదవ్ తెలిపారు. ఈరోజు జరిగిన పోలింగ్ నేపథ్యంలో కుటుంబంతో సహా తన స్వగ్రామంలో మల్లి బాబు యాదవ్ ఓటు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా పాత్రికేయుల సమావేశంలో మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గెలుపు తథ్యమని, ఇన్నాళ్లు మేము చేసిన కృషికి జూన్ 4వ తారీఖున ఫలితం రాబోతుందని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు తెలంగాణ వ్యాప్తంగా క్లీన్ స్విప్ట్ చేయబోతుందని, భారతదేశానికి రాహుల్ గాంధీ ప్రధాని కాగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈసారి ఓటర్లు తమకు తాముగా స్వచ్ఛందంగా చైతన్యమై ఓట్లు వేశారని, పోలింగ్ శాతం పెరిగిందని తెలిపారు. రాబోయే రోజులలో కాంగ్రెస్ పార్టీ హయాంలో మేనిఫెస్టిలో ప్రకటించిన విధంగా ప్రతి పథకాన్ని అమలు చేయడం జరుగుతుందని, ముఖ్యంగా బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీలు కాంగ్రెస్ పార్టీకి భారీ ఎత్తున ఓట్లు వేశారని, ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమలో మత్స్య శాఖ సొసైటీ అధ్యక్షులు మేకల మల్లికార్జునరావు, భూక్య నాగేంద్రబాబు, జాటోత్ రా మ పరిమిశెట్టి సాంబయ్య మంగ్య, దాసరి గురేషు, చెన్నబోయిన రామారావు ఉబ్బని రాములు, నాతి బ్రహ్మం వాంకుడోత్ బాలాజీ, గుగులోతు రవి కురుసం రవి, గుగులోతు మంగ సత్తి చిట్టిబాబు చల్ల మల్లయ్య, గుగులోతు కృష్ణ గుగులోతు రమేష్ తదితరులు పాల్గొన్నారు

# పోలింగ్ స్టేషన్ ముందల వైద్య సిబ్బంది సేవలు




వాస్తవ తెలంగాణ కూసుమంచి: కూసుమంచి మండల వ్యాప్తంగా ఈరోజు జరిగిన పార్లమెంట్ ఎన్నికలకు ప్రజల ఆరోగ్య విషయంలో 47 పోలింగ్ స్టేషన్లో మరియు 67 పోలింగ్ బూతుల్లో ప్రథమ చికిత్స కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు సోమవారం డాక్టర్ కిషోర్ కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ప్రథమ చికిత్స కేంద్రానికి ఒక ఏఎన్ఎం ఒక ఆశను ఏర్పాటు చేయడం జరిగింది. 98 మంది వైద్య సిబ్బందిని నియమించడం జరిగింది. వీరి పర్యవేక్షణకు 6 గురు హెల్త్ సూపర్వైజర్ ను నియమించడం జరిగింది. వీరందరికీ డాక్టర్ కిషోర్ కుమార్ పర్యవేక్షణతో పాటు అన్ని విధాల సహాయ, సహకారాలను అందిస్తూ, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఆరోగ్య విషయంలో అందరికీ సేవలందిస్తూ, తమ విధులను సక్రమంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కిషోర్ కుమార్, సి హెచ్ ఓ ఎండి వలీవుద్దీన్, వైద్య సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఖేఢ్ ముద్దుబిడ్డ ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవ్ రెడ్డి జన్మదిన వేడుకలు




సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో మే 13 వాస్తవ తెలంగాణ న్యూస్ రిపోర్టర్: నారాయ-ణఖేడ్ నియోజకవర్గం శా-సనసభ్యులు డాక్టర్ పి సంజీవ్ రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా నారాయణఖేడ్ నియోజకవర్గంలో మానూర్ మండలం పరిధిలో బోరంచ గ్రామం శివారులో మంజీర నది ఒడ్డున అతి పూరితమైన ప్రసిద్ధి చెందిన శ్రీ నల్ల పోచమ్మ సన్నిధిలో మంగళవారం పేదల పెన్నిధి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,అన్నా అంటే నేనున్నాను అనే మా ప్రియతమ నాయకుడు ముద్దుబిడ్డ నారాయణఖేడ్ నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ పి సంజీవ్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించినట్లు కాంగ్రెస్ సీనియర్ నాయకులు పేర్కొన్నారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాట్లాడుతూ ఈ కార్యక్రమం మధ్యాహ్నం 12:00 గంటకు ఉంటుందని ఈ కార్యక్రమాన్ని ఖేఢ్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు అభిమానులు య-ువత యువకులు అధిక సంఖ్యలో విచ్చేసి విజయవంతంగా చేయాలని పిలుపునిచ్చారు.

# కుటుంబ సమేతంగా ఓటు హక్కును వినియోగించుకున్న ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పొద్దుటూరు వినయ్ రెడ్డి



ఆర్మూర్ మే13, వాస్తవ తెలంగాణ న్యూస్ : ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి ఆర్మూరు పట్టణంలో తన ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవడం ఆనందంగా ఉందని, ఓటు వేయడం ప్రతి పౌరుడి బాధ్యత అని, ఓటు హక్కును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala ,(M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph: 8499902850/ RNI NO:TEL TEL02028

```
ERROR: ioerror
OFFENDING COMMAND: image

STACK:

true
-1
false
0
-null-
-null-
-null-
1.0
1.0
1.0
```